# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి



## ప్రజావాణికి దసరా ఎఫెక్ట్ ..ఆర్జీలు నిల్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి ఆర్జీలు లేక దసరా ఎఫెక్ట్ స్పష్టంగా కనిపించింది. మండల స్థాయి అధికారులు మాత్రం అన్ని శాఖల నుండి అందరు హాజరు అయ్యారనీ ఏ శాఖలకు సంబంధించి ఒక్క వినతి కూడా రాలేదని ఎండివో విజయ తెలిపారు. ప్రజలు ఎప్పటి లాగే తమ సమస్యల పరిష్కారాలకై ప్రతి సోమవారం ప్రజావాణిలో ఆర్జీలు స్వీకరించుటకు ఉ.గం.10లనుండి మ.గం.1 వరకు అధికారులు ఆఫీస్‌లో అందుబాటులో ఉంటారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ,సూప రింటెండెంట్ సత్యనారాయణ రెడ్డి ,మండల వైద్యాధికా



రిణి డాక్టర్ శ్రీవాణి, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఇతర సిబ్బంది ప్రజావాణిలో పాల్గొన్నారు.

### ఆడపిల్లను కాపాడుకుందాం..
# ప్రకృతిని పరిరక్షించుకుందాం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆడపిల్లను పుట్టనిద్దాంబతకని ద్దాంచదువనిద్దాంఎదగనిద్దాం అనే నినాదంతో జన విజ్ఞాన వేదిక (జెవివి) తెలంగాణ,పర్యావరణ పరిరక్షణ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఆదివారం రాత్రి బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లల జననాన్ని స్వాగతించాలని,వారికి సమాన హక్కులు కల్పించి అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని శాస్త్ర స్కూల్ పక్క గ్రౌండ్, పాత మార్కెట్ యార్డ్ స్థలం,పెద్ద చెరువు కట్ట, బాబాన్ సాహెబ్ గూడెం స్థలాలలో ఈ వేడుకలు జరిగాయి. ప్రస్తుత ఎల్నినో పరిస్థితుల్లో ప్రకృతి వనరుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం నింపారు.కృత్రిమ రసాయన రంగులు,కాగితం,ప్లాస్టిక్ పూలు వినియోగించని బతుకమ్మలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. బతుకమ్మ ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీక అని,అడవి పూలు కనుమరుగైతే తేనెటీగలు, సీతాకోకచిలుకలు వంటి పరాగసంపర్క జీవుల మనుగడ దెబ్బతింటుందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజా చైతన్య కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం,




మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ చౌగోనిరజిత శ్రీనివాస్, కౌన్సిలర్లు గాజుల సుకన్య, కందాల బిక్షం రెడ్డి, లింగాల వెంకన్న, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు బహ కను కుంట్ల విద్యాసాగర్, జిల్లా కార్యదర్శులు గంగాధరి భద్రయ్య, యానాల కోకిల, వంటిపాక నగేష్,చల్లోజు శ్రీనివాస్,విజయలక్ష్మి, మౌనిక,వెన్నెల, పల్స వెంకటేశ్వర్లు, చౌగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# టిజిపిఎస్‌సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్
### ఎస్‌పిఆర్ స్కూల్‌లో పరీక్ష కేంద్రం - 365 మంది అభ్యర్థులు హాజరు

**ప్రజాపక్షం/నల్లగొండ :** టిజిపిఎస్‌సి ఆధ్వర్యంలో ఈ నెల 24,26 తేదీలలో నిర్వహించనున్న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ (గ్రేడ్2), అసిస్టెంట్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం టీజీపీఎస్‌సి చైర్మన్ బుర్ర వెంకటేశం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు.నల్లగొండ పట్టణంలోని నేతాజీ నగర్ (రామగిరి)లోని ఎస్‌పిఆర్ పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.24న అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్షకు 185 మంది,26న అసిస్టెంట్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పరీక్షకు 180 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, పరీక్షలు ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు షిఫ్టులలో ఉంటాయని తెలిపారు.అభ్యర్థులు గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని,30 నిమిషాల ముందే గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రం లోపల, వెలుపల బందోబస్తు, నిరంతర విద్యుత్,తాగునీరు,పరిశుభ్రత,వైద్య శిబిరం,బస్సు సౌకర్యం, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, ప్రేమ్ కరణ్ రెడ్డి,ఆర్‌డిఓ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి మరింత కృషి చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నూతనంగా ఏర్పాటైన ల్లగొండ అధికారుల సంక్షేమ సంఘం (నోవా) జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక




సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో నోవా ఏకగ్రీవంగా ఎన్నికైంది.ఈ మేరకు ప్రజావాణిలో నూతనంగా ఎన్నికైన నోవా సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. నోవా తరపున అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ప్రజలకు మేలు కలిగేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**నూతన కార్యవర్గం :** చైర్మన్‌గా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ప్రెసిడెంట్‌గా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి.విజయేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్,కోశాధికారిగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎండీ అక్బర్ అలీ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శశికళ,పంచాయతీరాజ్ ఈఈ ఎం.గిరిధర్,జాయింట్ సెక్రటరీలుగా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శాంతకుమారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఏ.సంజీవ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.సాహితీ,జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ వ్యవహరిస్తారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నల్లగొండ :** రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని,దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో జీవించాలని కోరారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలు జరుపుకోవాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాలకు ఈ పండుగ శుభాలు తీసుకురావాలని కోరారు. తెలంగాణ అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని,ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మె ల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. అందరిలో చెడు తొలగి మంచి ఆలోచ నలతో ముందుకు సాగాలన్నారు. శమి పూజ చేసి జమ్మి ఆకును బం గారంగా స్వీకరించే గొప్ప సంస్కృతి మనదని తెలిపారు. పాలపిట్ట, జమ్మి చెట్టును రాష్ట్ర చిహ్నాలుగా గుర్తించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. దసరా వేడుకలు ప్రశాంతం గా జరుపుకోవాలని కోరారు. ఈ విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలని ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను అందించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దృఢమైన సంకల్పం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తుందనే స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సానుకూలత, విజయాలను తీసుకురావాలని కోరారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి దివ్య ప్రతీకగా నిలిచే ఈ విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నిరంతరం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన బీసీ సామాజిక వర్గాలు అన్ని రంగాల్లో విశేషంగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో సుఖశాంతులతో జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విజయదశమి సందర్భంగా సమాజంలో కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవ ప్రదమైన భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను కలిగిస్తాయని అన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు వారిని ప్రోత్సహించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఫౌండేషన్ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్యాంసుందర్ రెడ్డి చంద్రకళకు సన్మానం

**ప్రజాపక్షం/త్రిపురారం** :మండలంలోని 32 గ్రామ పంచాయతీల వార్డు నెంబర్ల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన త్రిపురారం గ్రామపంచాయతీ 11వ వార్డు నెంబర్ గోపు శ్యాంసుందర్ రెడ్డి,పడిశల చంద్రకళ కొండల్ ను సోమవారం స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేంద్ర కుమార్, ఉప సర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి,వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య,నల్లగంతుల శివ, పల్లెబోయిన సైదులు,కొంచెం శ్రీకాంత్, రావుల పార్వతమ్మ,బైరం కౌసల్య,పెళ్లూరి రాణి,మూల కోటేశ్వరి తదితరులున్నారు.



# నల్లగొండ రైతు బహిరంగ సభకు కదలిరావాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు ఎటువంటి సమస్యలు లేకుండా జీవించినప్పుడే దేశం ఆర్థికంగా బాగుపడుతుందని రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంపై, టాకా రోడ్డులోని బహుళ అంతస్తుల భవనంపై ఏఐకేఎస్ జాతీయ మహాసభల ప్రచార బెలూన్లను జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న ఆల్ ఇండియా కిసాన్ సభా జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లాలోని ప్రతి ఇంటి నుంచి ఒక మనిషి, ఊరు నుంచి ఒక బండి చొప్పున రైతులు వేలాదిగా కదలిరావాలని పిలుపునిచ్చారు. రైతుకు పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, అప్పుల నుంచి విముక్తి, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, గౌరవప్రదమైన జీవితం లభించినప్పుడే వ్యవసాయరంగం బలోపేతమవుతుందని తెలిపారు.నల్లగొండలో జరగనున్న 36వ ఏఐకేఎస్ జాతీయ మహాసభలు దేశంలోని రైతాంగ సమస్యలను జాతీయస్థాయిలో విస్తృతంగా చర్చించడానికి, భవిష్యత్ రైతు ఉద్యమాల దిశను ఖరారు చేయడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలవనున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్ రెడ్డి, రవినాయక్, సీతారాములు, వీరారెడ్డి, గోవింద్‌రెడ్డి, అరుణ, గోవర్ధన, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో నీరు పుష్కలంగా ఉంటే, తెలంగాణలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రైతులు పంటల సాగు విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మంత్రులు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా స్వప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, 3వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, నాయకులు సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, చెన్నబోయిన సైదులు, జక్కుల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో లబ్ధిదారులకు వెసులుబాటు



**ప్రజాపక్షం/నాంపల్లి** : స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా,సులభంగా అందుతాయని,క్యూఆర్ కోడ్ ఆధారంగా ఎక్కడైనా సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని తహసీల్దార్ అంబటి ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ స్మార్ట్ కార్డుతో అనుసంధానం అవుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రేషన్ కార్డుల్లో పేర్లు చేర్చడం, తొలగింపు, తప్పుల సవరణ వంటి సేవలను కూడా మండల కార్యాలయంలో పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క చంద్రశేఖర్,ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య,వార్డు సభ్యులు,రెవెన్యూ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సోమక్క మృతి బాధాకరం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకురాలు, మాజీ ఎంపిటిసి చెట్టిపల్లి సోమక్క మృతి బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ గుండాల మండల అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త అన్నారు. సోమవారం మాజీ ఎంపిటిసి సోమక్క పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టిపల్లి సోమక్క మృతి కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరని లోటు అని ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేసిన నాయకురాలు సోమక్క అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు రాంరెడ్డి, బిక్షం, ఆంజనేయులు, సర్పంచులు అనిల్, ఉపేందర్ ఉన్నారు.



## దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/త్రిపురారం:** కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ అన్నారు.సోమవారం దసరా ఉత్సవంలో భాగంగా గ్రామపంచాయతీ దగ్గర గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ లో వివిధ హోదాలలో పనిచేస్తున్న కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కోడి రెక్క రాజు, ఉప సర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి,మండల వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షుడు గోపుశ్యాంసుందర్ రెడ్డి,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





## దాతృత్వం చాటుకున్న పటేల్ రమేష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** మండలంలోని బాలెంల స్టేజీ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలకుంట్ల నాగరాజు, గుర్రం సైదులు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం ఆయన వారి నివాసాలకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు పార్టీకి వెన్నుముక్క లాంటి వారని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఆపద సమయంలో వారికి తోడుగా నిలవడమే తమ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 2.80 కోట్లు మంజూరు

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.2.80 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలంలో మిట్యాతండా నుంచి వసంతాపురం సిఎడి రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.30 కోట్లు, పాలవరం నుంచి పాలేరు వాగు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం మీట్యతండా నుంచి వసంతాపురం వరకు తారురోడ్డు కోసం ఎదురుచూపులు అనే వార్త ప్రజాపక్షంలో రావడం విశేషం.

## గురుకులాల్లో సరుకుల కొరతను తీర్చాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్రంలోని గురుకులాలు,ప్రభుత్వ వసతి గృహాలు,ఆశ్రమ పాఠశాలల్లో నిత్యావసర సరుకుల సరఫరా సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ అధ్యక్షుడు ఆరూరి ప్రణీత్ డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు తొమ్మిది లక్షల మంది విద్యార్థుల భోజనం, ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదన్నారు. 1,024 గురుకులాలు,243 ఆశ్రమ పాఠశాలలు,195 ఏకలవ్య పాఠశాలలు,400కు పైగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో సరుకుల సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్రీకృత సరఫరా బాధ్యతలు చేపట్టిన ఎన్‌సీసీఎఫ్ సంస్థ సకాలంలో సరుకులు అందించడంపై స్పష్టత లేకపోవడంతో సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు. అవసరమైతే పాత కాంట్రాక్టర్ల ద్వారా తాత్కాలికంగా సరఫరా కొనసాగించి,బియ్యం,పప్పులు,నూనె,కూరగాయలు తదితర సరుకులు నిరంతరాయంగా అందించాలని కోరారు.టెండర్లు,ధరలు,సరుకుల నాణ్యతపై పారదర్శకత పాటిస్తూ,నిర్లక్ష్యంగా వ్యవహరించే సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.

## పాలపిట్టను బంధిస్తే కఠిన చర్యలు

### నకిరేకల్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి.అశోక్‌రెడ్డి

**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను పట్టుకోవడం,బంధించడం,రెక్కలు కత్తిరించడం,దారాలతో కట్టివేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని నకిరేకల్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి.అశోక్‌రెడ్డి హెచ్చరించారు.పర్వదినాల సందర్భంగా పాలపిట్టలను బంధించి హింసించకుండా ప్రకృతిలోనే స్వేచ్ఛగా ఎగరనివ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదృష్టం కలిసివస్తుందనే నమ్మకంతో పాలపిట్టలను పట్టుకోవడం, వాటి స్వేచ్ఛకు భంగం కలిగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. పక్షులను అక్రమంగా పట్టుకోవడం,బంధించడం, రవాణా చేయడం, వాటిపై క్రూరత్వానికి పాల్పడటం శిక్షార్హమని స్పష్టం చేశారు.పాలపిట్టలను అక్రమంగా పట్టుకోవడం,బంధించడం లేదా రవాణా చేయడం గమనిస్తే అటవీశాఖ టోల్‌ఫ్రీ హెల్ప్ లైన్ 18004255364కు సమాచారం అందించాలని ఆయన కోరారు.పాలపిట్టను కాపాడటం ద్వారా తెలంగాణ సంస్కృతి, గౌరవాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు









**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగిడి రాధారామలింగం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నామిరెడ్డి మట్టారెడ్డి, వార్డు సభ్యులు పెండం విజయ్, పరంగి సురేషు, బొజ్జ కృష్ణారావు, సింహాద్రి సుబ్బారావు, పరంగి పుల్లయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ ధరావత్ రాము నాయక్, వైస్ చైర్మన్ వెంకన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని అవంతీపురం గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం వద్దే ఓబన్న యూత్ ఆధ్వర్యంలో ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట ఉన్న అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహా రెడ్డి, జిల్లా రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెమట పద్మ మదర్, గుమ్మడెల్లి పెద్ద సోమయ్య, బొప్పన కోటయ్య బాబు, ఆదర్శ రైతు సంద్రాల వెంకన్న, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** దసరా నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో సోమవారం శివదుర్గ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాల గొప్పదని అన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లపూరి రాములమ్మ, శివదుర్గ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని భవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవాని మాలదారులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, సురేష్‌రెడ్డి, లలిత, సురిబాబు, మంగ్య నాయక్‌తో పాటు భవాని యూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు జిల్లా ఆర్య వైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మికాంత్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయంలో సోమవారం శ్రీమహిషాసుర మర్ధిని దేవిగా అమ్మవారిని శృతి లక్ష్మికాంత్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు మురళీధర్, ఓరుగంటి కనకరత్నం, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్:** నియోజకవర్గ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన చండీయాగంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అబ్బగోని రమేష్,గుణగంటి వెంకన్న,గౌడ్ వెంకన్న, జి. సైదులు, జనార్ధన్,కోట అశోక్,భూపతి శ్రవణ్,కొండ రాకేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** ప్రతి ఒక్కరూ అంబ భవాని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం నేరేడుగొమ్ము మండలం పెద్ద మునిగల్ గ్రామంలోని అంబ భవాని దేవాలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, భాస్కర్, మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, బాలయ్య, మాజీ ఎంపిపి పద్మ హన్మనాయక్, సుభాష్, ముత్యాల సర్వయ్య, రాజవర్ధన్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, శ్రీనివాస్ గౌడ్, సైలెండర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.





## సభకు ముదిరాజ్‌లు తరలిరావాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈనెల 22న జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రాబిన్ హుడ్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న జయంతికి జిల్లాలోని ముదిరాజ్‌లు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బిసి జెఎసి చైర్మన్ బోళ్ల కరుణాకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ప్రజావీరుడు, తెలంగాణ రాబిన్‌వుడ్, బిసిల బంధువు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి గోడ పత్రికను ముదిరాజ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాలపై నాటి దొరలు, భూస్వాములు, సంపన్న వర్గాలు చేస్తున్న అకృత్యాలను ఎదిరించిన మహనీయుడు సాయన్న అని కొనియాడారు. అటువంటి సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ మహానాయకుడి జయంతికి ప్రతి ముదిరాజ్ ఇంటి నుండి ఒక్కొక్కరిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగా వెంకటేశ్వర్లు ముదిరాజ్, నార్ల రమేష్ ముదిరాజ్, కోదాటి శ్రీను ముదిరాజ్, అంకిరెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, నీలం రాములు ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు సీనియర్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి రూ.1లక్ష విలువ గల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంసృ్కతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ప్రతి సంవత్సరం జరుపుకునేందుకు తనవంతుగా బహుమతులను అందజేసి ప్రోత్సహించినట్లు తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగ ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, ఐకమత్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## ఉత్సవాలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఈనెల 14న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆటపాటలతో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం 69వ జెండా పండుగను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు. సోమవారం మండలంలోని అనాజీపురం గ్రామం లో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు పొడిశెట్టి సైదులు, నాయకులు కాశయ్య, సైదులు, జానకిరాములు, జానయ్య, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.



## పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు ఘనంగా నిర్వహించారు.ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజలు,ఎంటి విభాగంలో వాహన పూజలను జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ నిర్వహించి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని,దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు విద్య,ఉద్యోగ,వ్యాపార,వ్యవసాయ తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విజయపథంలో ముం దుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్, ఎస్‌బి సీఐ నాగరాజు,డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్,వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,ఆర్‌ఐలు సంతోష్, శ్రీను,నరసింహ,సురప్ప నాయుడు,హరిబాబు,కళ్యాణ్ రాజ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

